

సిసిఆర్‌సి కార్డుల జారీ వేగవంతం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో పంట సాగు హక్కు పత్రాల (సిసిఆర్‌సి) జారీ ప్రక్రియను వేగవంతం చేశామని వ్యవసాయశాఖ జెడి కె.శ్రీధర్ తెలిపారు. 'కౌలు కార్డులు దక్కేదెవరికి?' శీర్షికన ప్రజాశక్తి జిల్లా పేజీలో ఈనెల పదో తేదీన ప్రచురితమైన కథనంపై ఆయన వివరణ ఇచ్చారు. కౌలు రైతు ఒప్పంద పత్రాలపై భూ యజమానులకు అవగాహన కల్పించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ఈనెల రెండో తేదీ నుంచి 13 వరకు సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 9,450 మందికి కార్డులు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని, ఇప్పటివరకు 607 మందికి జారీ చేశామని వివరించారు.

నినదించిన కార్మిక లోకం

- డిమాండ్స్ డేలో భాగంగా నిరసన కార్యక్రమాలు
- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి
- సిఐటియు నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం యంత్రాంగం

అఖిల భారత కోర్కెల దినాన్ని పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యాన చేపట్టిన నిరసనల్లో జిల్లాలోని కార్మికులు భాగస్వామ్యమయ్యారు. అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వెలుగు, ఉపాధి హామీ, ఇతర రంగాల కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ తహశీల్దార్ కార్యాలయాలు, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద బుధవారం ఆందోళనలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించిన తహశీల్దార్లు, ఇతర అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, స్కీమ్‌వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, సామాజిక భద్రతా పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు.



ఆమదాలవలస : ధర్నా చేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే బిజెపి తన పాత విధానాలనే కొనసాగించడానికి సిద్ధమవుతోందని సిఐటియు, పలు యూనియన్ల నాయకులు విమర్శించారు. అన్నింటికంటే ప్రమాదకరమైన లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి సిద్ధమవుతోందని తెలిపారు. లేబర్ కోడ్‌లు అమలైతే సమ్మెలు చేయడం కూడా సాధ్యం కాదన్నారు. పనివేళలు పెంచడం, ఉన్న హక్కులు తొలగించడం, జీతాలు పెంచకపోవడం, నిర్బంధాన్ని తీవ్రతరం చేయడం యాజమాన్యాలకు సులువు అవుతుందని చెప్పారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, వెలుగు, మెప్మా, ఉపాధి హామీ, సేంద్రీయ వ్యవసాయం, 108, 104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనాలు చెల్లించాలని, పెన్షన్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు రూ.26 వేలు చొప్పున నిర్ణయించి అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, కంటింజెంట్, పార్ట్ టైమ్, గెస్ట్ తదితర ఉద్యోగ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతంలో హైడ్రాలిక్ ఫోమ్ ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలన్నారు. శ్యామ్‌క్రగ్ పిస్టన్స్ రింగ్స్ యాజమాన్యం తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. రిమ్స్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. నీలం జ్యూట్ పరిశ్రమను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ బ్రూవరీస్, రెడ్డీస్ లేబొరేటరీస్, అరబిందో, మందస రైస్‌మిల్లు కార్మికుల ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చాలన్నారు.



శ్రీకాకుళం అర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

శ్రీకాకుళం నగరంలో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు డే అండ్‌నైట్ కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అక్కడ ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ బి.వి రాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, కో-కన్వీనర్ ఎం.గోవర్ధనరావు, పోస్టల్ ఉద్యోగ సంఘం నాయకులు కె.చంద్రశేఖర్, పెన్షనర్ల సంఘ నాయకులు డి.పార్వతీశం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.బలరాం, కళాసీ సంఘ నాయకులు బి.చిన్నారావు, నీలం జ్యూట్ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు కళ్యాణి, కె.జ్యోతి, లీలారత్నం తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో రామతీర్థాలు కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బి.హేమసుందరరావుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, నాయకులు వెలమల.రమణ, శ్యామ్‌క్రగ్ పిస్టన్స్ రింగ్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.అప్పలనర్సయ్య, జి.కిరణ్, రెడ్డీస్ లేబొరేటరీస్ యూనియన్ నాయకులు పి.రామకృష్ణ విఆర్ఎ, కళాసీ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రణస్థలం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షులు కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం : తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

నరసన్నపేటలో ఎంపిడిఒ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో వన్ వే సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రాంబాబుకు వినతిపత్రం అందించారు. అక్కడ్నుంచి ఐసిడిఎస్ కార్యాలయానికి చేరుకుని సిడిపిఒ నీరజకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, అంగన్వాడీ సెక్టార్ అధ్యక్షులు పి.భూలక్ష్మి, పంచాది లతాదేవి తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పాల్ కిరణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జ్యోతిలక్ష్మి, నాగరత్నం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బూర్జ తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ, ఆశ, ఉపాధి హామీ, మధ్యాహ్న భోజన పథకం, వెలుగు తదితర కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ అంబేద్కర్‌కు వినతిపత్రం అందించారు.

లావేరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకులు రత్నాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం.వి.లక్ష్మి, పి.దేవి, ఎండిఎం పథకం నాయకులు టి.రామానుజమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట : తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న స్కీమ్‌వర్కర్లు

జి.సిగడాంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం తహశీల్దార్ ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెలమల రమణ, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

పలాసలో కాశీబుగ్గ పాతబస్టాండ్ నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన అనంతరం ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, తెప్పల సింహాద్రి, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి.సునీత, పి.పద్మ, కె.సరస్వతి, ఆశా యూనియన్ నాయకులు ఎం.లావణ్య, వై.హేమలత, మధ్యాహ్నం భోజనం పథకం యూనియన్ నాయకులు పి.భూదేవి, బి.శశిరేఖ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.మురగన్, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో చేపట్టిన నిరసనలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, రైతుసంఘం నాయకులు బగాది వాసుదేవరావు, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి తహశీల్దార్ కె.జానకమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, విఆర్ఎ సంఘం జిల్లా అధ్యక్షులు త్రినాథరావు, కార్యదర్శి రమణమూర్తి అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షులు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలో సిఐటియు నాయకులు ఎన్.మోహనరావు, శ్రామిక మహిళా నాయకులు బి.సుగుణావతి, బి.లక్ష్మి, రైతు సంఘం జిల్లా నాయకులు టి.భాస్కరరావు, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

నందిగాం తహశీల్దార్ కార్యాలయం ధర్నా అనంతరం తహశీల్దార్ వి.పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాలిన సాంబమూర్తి, అంగన్వాడీ సంఘ నాయకులు పి.పద్మావతి, యు.అలివేణి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ లచ్చపాత్రునికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, ఆశా యూనియన్ నాయకులు వి.అన్నపూర్ణ, రైస్‌మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కవిటి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రామచంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, అంగన్వాడీ, ఆశా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఎన్.వి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, కూర్మారావు, గౌరమ్మ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.


సోంపేట తహశీల్దార్ కార్యాలయం ధర్నా అనంరతం తహశీల్దార్ కె.విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంగారు లక్ష్మీనారాయణ, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట కార్యదర్శి టోకరా

- పోలీసులకు ఫిర్యాదు
- శాఖాపరమైన నోటీసులు జారీ

ప్రజాశక్తి- కవిటి

నిరుద్యోగులే లక్ష్యంగా జిల్లాలో ఓ పంచాయతీ అధికారి సాగిస్తున్న దందాకు మరో అభాగ్యుడు బలయ్యాడు. మందస మండలం లోహరిబంద పంచాయతీ కార్యదర్శి మన్నం సతీష్‌బాబు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తనని మోసం చేసినట్టు శ్రీకాకుళం నగరంలోని శ్రీనివాస నగర్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న మైగాపు గౌరీ శంకర్ బుధవారం శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు, బాధితుడు అందించిన సమాచారం మేరకు... వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న గౌరీ శంకర్‌కు ప్రభుత్వ వాహనం ఇప్పిస్తానని చెప్పిన సతీష్‌బాబు అతని నుంచి రూ.1.30 లక్షలు వసూలు చేశాడు. అదే సమయంలో శంకర్ కొడుకు ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడని తెలుసుకుని.. అతనికీ ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మరో రూ.లక్ష తీసుకున్నాడు. ఏడాది గడిచినా ఇటు తనకి వాహనం రాకపోవడం, అటు కొడుక్కి ఉద్యోగం ఇప్పించకపోవడంతో సతీష్‌బాబును గౌరీ శంకర్ నిలదీశాడు. దీంతో తనకి సంబంధం లేదని సతీష్‌బాబు చేతులు దులుపుకున్నారు. దీంతో గౌరీశంకర్ ఒన్ టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. తనకు న్యాయం చేసి తన డబ్బులు తనకి ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు దీనిపై విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా, సతీష్‌బాబుపై ఉద్యోగాల పేరిట మోసం చేశాడని ఇప్పటికే రెండు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.



సతీష్‌బాబుకు జారీ చేసిన నోటీసులు

విచారణకు కలెక్టర్ ఆదేశం

నగరంలోని క్రిష్టియన్ కాలనీలో నివసిస్తున్న పిల్లా నరేష్ అనే యువకుడికి ఇండియన్ బ్యాంకులో మెసింజర్ ఉద్యోగం ఇప్పిస్తానని గతేడాది అక్టోబరు నుంచి 2024 జనవరి వరకు దశల వారీగా ఫోన్ పే ద్వారా రూ.5,11,392 లక్షలు తీసుకుని మోసం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై బాధితుడు జెడ్‌పిలో నిర్వహించిన మీకోసంలో ఫిర్యాదు చేయడంతో ఈ నెల 1న దీనిపై విచారణ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో సతీష్‌బాబుకు నోటీసులు ఇవ్వాలని మందస ఎంపిడిఒను డిపిఒ ఆదేశించారు. ఈ మేరకు సతీష్‌బాబుకు నోటీసులు జారీ చేసిన ఎంపిడిఒ ఈనెల 12న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఇదేకాకుండా గతంలో సరుబుజ్జిలిలో పనిచేసినప్పుడు ఎసిబికి పట్టుబడి సతీష్‌బాబు సస్పెండ్ అయినట్టు పంచాయతీ అధికారులు తెలిపారు.

పోర్టు పనులు వేగవంతం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - నౌపడ

మూలపేట పోర్టు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సంతబొమ్మాళి మండలంలోని మూలపేట పోర్టును బుధవారం పరిశీలించిన అనంతరం పోర్టు సమావేశ మందిరంలో పోర్టు అధికారులు, విశ్వసముద్ర కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోర్టులో చేపడుతున్న నార్త్, సౌత్ బ్రేక్ వాటర్ పనులు, అప్రోచ్ రోడ్డు, ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోర్టు కోసం ఎంతమేర ప్రభుత్వ, జిరాయతీ భూములు సేకరించారు, ఎంతమంది రైతులకు నష్టపరిహారం చెల్లించారు, భూములు ఇవ్వని రైతుల డిమాండ్లు తదితర విషయాలపై ఆరా తీశారు. భూములు ఇవ్వని రైతులు గత ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే రెండింతలు నష్టపరిహారం డిమాండ్ చేస్తున్నారని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి దశలో నిర్మిస్తున్న పోర్టు ముఖచిత్రం, మ్యాపు, కాంక్రీట్ వర్క్, పైపులైన్ వర్క్, ఎర్త్ లెవలింగ్ పనులు తదితర అంశాలను కలెక్టర్‌కు వివరించారు. త్వరలోనే మిగిలిన రైతుల నష్టపరిహారం, పెండింగ్‌లో ఉన్న పిడిఎఫ్ ప్యాకేజీలపై రైతులకు స్పష్టత ఇస్తామన్నారు. అనంతరం సముద్రంలో నిర్మిస్తున్న సౌత్ బ్రేక్ వాటర్ పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. నిర్మాణ తీరు, పనుల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిరుగు ప్రయాణంలో నౌపడ సమీపంలో పునరావాస కాలనీ, ఉప్పు భూములు, ఎపిఐఐసి భూములను పరిశీలించారు. ఆయన వెంట టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సంతబొమ్మాళి తహశీల్దార్ జి.సత్యనారాయణ, రెవెన్యూ, సర్వే అధికారులు, పోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సౌత్ బ్రేక్ వాటర్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరం

ప్రజాశక్తి - పొందూరు

జిల్లాలో ప్రతి పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. పొందూరు పట్టణంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. అపారిశుధ్య పరిస్థితులున్న చోట వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ఆయన వెంట ఇఒపిఆర్‌డి పి.సింహాచలం, వైద్యాధికారి నవీన్, పంచాయతీ ఇఒ రమేష్, సచివాలయం సిబ్బంది ఉన్నారు.



ఫలితాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని స్వయం ప్రతిపత్తి గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం మొదటి బ్యాచ్ రెండో సెమిస్టర్ ఫలితాలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి బుధవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో బిఎలో 93 శాతం, బిఎస్‌సిలో 71.37 శాతం, బికాంలో 87.83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్.కృష్ణారావు, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.ఎస్ కనకదుర్గ, ప్రశాంతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ సిహెచ్.కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎఐబిడిపిఎ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

ఆలిండియా బిఎస్ఎన్ఎల్-డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఐబిడిపిఎ) జిల్లా నాలుగో మహాసభలు నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా నాయకులు కె.గోపాలరావు, కె.ఉదయశంకర్, ఎం.గోవర్ధనరావు, వెంకటరావు పాణిగ్రహి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.సి.ఎస్ బోస్, బిఎస్ఎన్ఎల్ జిల్లా జనరల్ మేనేజర్ మర్రినాయుడు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.వెంకటరావు హాజరు కానున్నట్లు తెలిపారు. సంస్థ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లతో పాటు పోస్టల్, ఎల్ఐసి, రైల్వే ఆల్ పెన్షనర్సు హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వర్షాకాలం నేపథ్యంలో నగర ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. నగరంలోని ఎల్‌బిఎస్ కాలనీ, పద్మావతి నగర్, నీలమ్మకాలనీ, తోటపాలెం రోడ్డు, గుజరాతీపేట, నవభారత్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. పారిశుధ్య నిర్వహణతో పాటు కాలువల్లో పూడికతీత పనులను పరిశీలించారు. స్థానికులతో ఆయన మాట్లాడుతూ చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వీధుల్లోకి వస్తున్న వాహనాలకు అందించాలన్నారు. రోడ్లపై చెత్త వేయడం వల్ల గాలికి ఎగిరి తిరిగి కాలువల్లో పడుతోందని, చెత్తతో కాలువలు నిండిపోవడం వల్ల నీరు నిల్వ ఉంటోందన్నారు. కాలువల్లో మురుగును ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి చెత్తను రోడ్లపై వేయకుండా చూడాలన్నారు. వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయన్నారు. కాచి వడపోసిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. ఆయన వెంట ప్రజారోగ్య అధికారి వెంకటరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యాసంస్థల ఆవరణ, తరగతి గదుల్లో ఎలాంటి చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు. ప్రధానంగా తాగునీరు, మురుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, కేసుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతిగృహాల నిర్వహణ, ఏజెన్సీల పనితీరు మెరుగుపడాలన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన కుటుంబాల్లోని పేద పిల్లలకు విద్యా పథకాలను అందించే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐఒ దుర్గారావు, డివిఇఒ తవిటినాయుడు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ విశ్వమోహన్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, బిసి సంక్షేమ అధికారి బి.అనురాధ, డిసిఒ బాలాజీ నాయక్, ఎసిఇ లియాఖత్ అలీఖాన్, గిరిజన సంక్షేమశాఖ డీడీ అన్నదొర, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

త్వరితగతిన రహదారులు పూర్తి

ప్రజాశక్తి - కవిటి

త్వరితగతిన రహదారుల పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. మండలంలోని రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 13 రహదారుల మరమ్మత్తులకు రూ.1.82 కోట్లు మంజురైనట్లు తెలిపారు. వెంటనే ఆయా రహదారుల పనులు చేపట్టి పైన పేర్కొన్న రహదారులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇచ్ఛాపురం, జరడా, అంపురం, ఘాటి, ముకుందపురం, తలరంపర నుంచి ఇసకలపాలెం మీదుగా రామయ్యపట్నం, బారువ కొండిరేవు నుంచి రట్టి, చీకటి బ్రాంచ్ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఐదేళ్లుగా జంగిల్ క్లియరెన్స్ అన్న పదమే మరిచిపోయారని, తక్షణమే ఆ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ మరమ్మతుల పేరుతో ఎక్కడపడితే అక్కడ చెట్లు నరికేసి రోడ్డు పైనే వదిలేయడంతో చాలా ప్రమాదాలు సంభవించాయని చెప్పారు. ఒకానొక సమయంలో తన వాహనమే ప్రమాదానికి గురికావాల్సిందని, డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పిందని తెలిపారు. ఇంకా ఎక్కడైనా అటువంటి వ్యర్థాలు ఉంటే తక్షణమే తొలగించాలని సూచించారు. గత ఐదేళ్లలో రూ.20 కోట్లతో పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నిధుల కొరతతో సగానికి పైగా పనులు పూర్తి చేయలేదని చెప్పారు. ఎన్నో గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం, స్థానిక నాయకులు తాను గతంలో చేసిన పనుల్లో, తెచ్చిన నిధుల్లో కనీసం పది శాతం కూడా చేయలేకపోయారని విమర్శించారు. సమావేశంలో ఆర్అండ్‌బి డిఇ రామినాయుడు, ఎఇ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA
I.A.28/2024 in O.S.6/2023.

Between:
G. Niranjan & another.. ---Petitioners
And:
S.V. Ramana Murthy & others. ---Respondents

To,
R-5: Bathakala Venkata Rao, S/o late Guruvulu, aged about 35 years, Working in Army, residing at Door No.5-40, Padmanabhapuram village, P.O: Palasa,, Palasa Mandal/Tahsil, Srikakulam Dist.
R-6: Dokkara Adilaxmi, W/o Satyam, aged about 40 years, House-hold duties, residing at Padmanabha Colony. P.O: Palasa,, Palasa Mandal/Tahsil, Srikakulam Dist.
R-7 Salina Prabha, w/o Bhaskara Rao, aged about 37 years, house-hold duties, residing at Door No.8-2, Padmanabha Colony, P.O: Palasa,. Palasa Mandal/Tahsil, Srikakulam Dist.

Please take notice that the petitioners filed an L.R. Petition against you all and the same stands posted to **23-07-2024 at about 10-30 A.M.** in the above court, you are hereby required to appear in person or through an Advocate on **23-07-2024 at 10-30 A.M.** in the Court either in person or through an Advocate and represent your objections if any. failing which the matter will be decided in your absence as per law.

K.S. PRASAD BABU
ADVOCATE, SOMPETA.

హెల్మెట్ వినియోగంతో రక్షణ

టెక్కలి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టంలో భాగంగా ద్విచక్ర వాహనదారుడు తమ ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్లా అన్నారు. కోర్టు ఆవరణలో కక్షిదారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ ఉంటే తలకు దెబ్బతగలకుండా రక్షణ కల్పిస్తుందని అన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, న్యాయవాదులు ఖజానా వెంకటరావు, దవళ రాజేశ్వరరావు, సాయిరాజ్, పేడాడ బాబూరావు, వైకుంఠరావు పాణిగ్రాహి పాల్గొన్నారు.



టెక్కలి : మాట్లాడుతున్న జడ్జి తేజచక్రవర్తి మల్లా

ఇచ్ఛాపురం : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని శాంతినికేతన్ విద్యా సంస్థలు చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి తెలిపారు. తన విద్యాసంస్థలో విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శిరస్త్రానం ధరించిపోవడం వల్ల కలిగే నష్టాలు, ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వీడియోలను చూపించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూర్తి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, జోత్స్న, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ తేజస్ పాల్గొన్నారు.

పొందూరు: హెల్మెట్ వినియోగం ద్వారా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో బుధవారం హెల్మెట్ వినియోగంపై కక్షిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మంజుల, బ్రహ్మాజీ, రాము, అశోక్ పాల్గొన్నారు.

'ఉపాధి' నిధులు గోల్‌మాల్

● సామాజిక తనిఖీల్లో బయటపడిన వైనం ● ఆగ్రహం వ్యక్తం చేసిన డ్వామా పీడీ

ప్రజాశక్తి- బూర్జ

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టి రాజు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఉపాధి ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా ఉపాధి పనులు, వాటికి వెచ్చించిన నిధులు, రికవరీ సంబంధించిన వివరాలను రిసోర్స్‌పర్సన్స్ చదివి వినిపించారు. మండలంలో 30 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పథకంలో కొన్ని లోపాలు ఉన్నాయన్నారు. మస్టర్లలో ఆధార్ దిద్దుబాటు, ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే మొక్కలు పూర్తిగా పాడైపోయాయని, వేరే ప్రాంతాల్లో ఉండే వారికి కూడా మస్టర్లు వేశారని ఆరోపణ చేశారు. ఉపాధిహామీ ద్వారా వచ్చిన నిధులు కొన్ని గ్రామాల్లో మళ్లింపు జరిగాయని వివరించారు. ఉపాధి పనుల్లో ఈ విధంగా అక్రమాలు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల టిడిపి నాయకులు కృష్ణ, సోమినాయుడు, బెనర్జీ ప్రశ్నించారు. గత ఆర్థిక సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో పలు గ్రామాల్లో ఉపాధి నిధులు గోల్‌మాల్ అయినట్టు సామాజిక తనిఖీల్లో బయట పడింది. ముఖ్యంగా మండలంలో తుడ్డలి, డొంకలపర్త, లంకాం, లక్కుపురం, ఓవిపేట, నీలంపేట పంచాయతీల్లో రూ.లక్షల్లో ఉపాధి నిధులను విఆర్‌పిలు పక్కదారి పట్టించినట్టు సామాజిక తనిఖీ సిబ్బంది ప్రకటించగా, జరిగిన ప్రజావేదికలో పాల్గొన్న పలువురు నాయకులు, గ్రామస్తులు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లుపై ఫిర్యాదులు చేశారు. ఇటీవల గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీల్లో గుర్తించిన బినామీ మస్టర్లు, పనులు చేసిన వారికి కాకుండా ఇతరుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ, హౌసింగ్‌లో అవకతవకలపై ఆయా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించిన సామాజిక తనిఖీలో బయట పడ్డాయి. దీనిపై స్పందించిన పీడీ స్థానిక ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాహాచేసిన నిధులు రికవరీ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా, చెరువు గట్టుపైన వేసిన మొక్కలు 30 గ్రామ పంచాయతీల్లో కనబడలేదని సామాజిక తనిఖీ బృందాలు గుర్తించాయి. ఉపాధి పనులు నిర్వహించే స్థలంలో బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. ఎపిడి పి.రాధ, జిల్లా బిజినెస్ అధికారి లావరాజ్, ఎపిఒ రాజకుమార్, జెడ్‌పిటిసి రామారావు, మాజీ జెడ్‌పి టిసి ఎ.రామకృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు నాగేశ్వరరావు, గోపి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు



వినతిపత్రం అందజేస్తున్న రాజు

కేంద్రమంత్రికి అభినందనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు బుధవారం కలిసి అభినందించారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. కొళిగం రైల్వే అండర్ పాసెజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఆకాశవాణిలో 'జంధ్యాల' ధార్మిక బాణి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేంద్ర ప్రభుత్వ నిర్వహణలో శ్రేష్ట భారత్ కార్యక్రమాల్లో భాగంగా సిక్కు సంప్రదాయ గురువుల కోసం పది భాగాల ధారావాహికను విశాఖ ఆకాశవాణి రేడియో స్టేషన్ ద్వారా ప్రసారం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రసంగించేందుకు సీనియర్ జర్నలిస్ట్, నగరానికి చెందిన రచయిత జంధ్యాల శరత్ బాబుకు అవకాశం దక్కింది. ఆయన చేసిన ధార్మిక ఉపన్యాసాలను ఇప్పటికే విశాఖపట్నం రేడియో కేంద్రం ఆధ్వర్యాన రికార్డు చేశారు. వచ్చే ఆదివారం నుంచి సాయంత్రం వేళల్లో రెండున్నర నెలల పాటు ప్రసారం చేస్తున్నట్టు ఎఐఆర్ ఉన్నతాధికారులు లిఖిత పూర్వకంగా సమాచారం అందించారు.



మాట్లాడుతున్న శరత్‌బాబు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

న్యాయ పోరాటం చేస్తా

ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస : ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తనపై, కుటుంబంపై వైసిపి నాయకులు సోషల్ మీడియాపై చేసిన వికృత ప్రచారంపై న్యాయ పోరాటం చేస్తానని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. బుధవారం విశాఖపట్నం అడిషనల్ సివిల్ కోర్టులో హాజరయ్యారు. అనంతరం కోర్టు ముందు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం 2వ అదనపు సివిల్ కోర్టులో కేసు నమోదు అయ్యిందని అన్నారు. విపక్షంలో ఉన్న సమయంలో సోషల్ మీడియాలో తనతో పాటు తన కుటుంబాన్నీ మానసికంగా ఇబ్బంది పెట్టే విధంగా వైసిపి నాయకులు వికృత పోస్టులు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పర్యాయాలు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినా అప్పటి వైసిపి నాయకుల ఒత్తిళ్ల కారణంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించానని, హద్దుమీరి అసహ్యకర రాతలు రాసేవారికి, వారిని ప్రోత్సహించి ప్రేరేపించే వారికి న్యాయస్థానానికి రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి సమస్యలు ఉన్న ప్రతి మహిళా మనస్థాపానికి గురికాకూడదని, తన న్యాయపోరాటం ద్వారా సభ్యసమాజానికి ఒక అవగాహన కల్పించే ప్రయత్నానికి మద్దతు తెలపాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో బాధితులు ఎవరు ఉన్నా వారికి తన సహాయం ఉంటుందని స్పష్టం చేశారు.



అవగాహన కల్పిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త భాగ్యలక్ష్మి

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి- పొందూరు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారించి అధిక దిగుబడిని సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మండలం బురిడి కంచరాంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆమదాలవలస, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి పంట విత్తనాలను విత్తన శుద్ధి చేసుకొని విత్తనాలు నాటుకోవడం వలన మొదటి దశలో వచ్చు పురుగులు, తెగుళ్లు 30 రోజుల వరకు రాకుండా నివారించుకోవచ్చన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి పత్తి విత్తితే మొలక శాతం పెరుగుతుందన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ పత్తిలో మొదటి దశలో ఆశించే రసం పీల్చే పురుగు, సమగ్ర యాజమాన్యం చర్యలు, మొక్కజొన్నలో కత్తిరి పురుగు నివారణపై తెలియజేశారు. కార్యక్రమంలో విఎఎ అనిల్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, భీమారావు, రైతులు గణేష్, వెంకట్రావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి- కవిటి

విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గత ఐదేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కంచిలి గ్రామం అబ్దుల్ కలామ్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు కుమారుడు ప్రదీప్‌తో కలిసి తమకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే అశోక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలో జూనియర్ కళాశాల వెనుకవైపు 145 మంది నిరుపేదలకు అబ్దుల్ కలామ్ కాలనీ పేరుతో ఇళ్ల స్థలాలు మంజూరైనట్టు తెలిపారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం తమ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో అలసత్వం వహించిందని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే కంచిలి మండలం కుంబరినౌగాం పంచాయతీలోని భువనపురం, బుర్రాపడ, రంగోయి, కొనక, సింకులి, సింగుపురం, బాలిగాం, తెంబుర గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు గత 40 ఏళ్లుగా భూములు సాగుచేస్తున్నా వారికి పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వపరంగా ఎటువంటి సౌకర్యాలు పొందలేకపోతున్నారని, వారికి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ కన్వీనర్ ఐ లోకనాథం అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ సభ్యులు హరిచంద్ర, ధను ప్రధాన్, కూర ప్రధాన్, దీనబంధు, బొబ్బి, సోమేష్, గణేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

మత్తు పదార్థాలకు బానిస కావద్దు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- నరసన్నపేట

జిల్లాలో మాదకద్రవ్యాల వ్యాపారాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఎఐవైఎఫ్ ఆధ్వర్యాన బుధవారం ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలను మత్తు పదార్థాల భారినుంచి రక్షించాలన్నారు. జిల్లాలో గంజాయి వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతుందని, పోలీసలు చొరవ చూపి నియంత్రించాలని కోరారు. ఖైనా, గుట్కా వ్యాపారాలు ఇంకా సాగుతున్నాయని, వాటినీ నిలువరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, సాంబశివరాజు, గిరి, మోహన్ కుమార్, చరణ్ పాల్గొన్నారు.

ఉచిత ఇసుకతో సామాన్యులకు మేలు

ప్రజాశక్తి- పలాస

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం ద్వారా సామాన్యులు ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు అవకాశం కలుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస ఇందిరాచౌక్ కూడలి వద్ద టిడిపి ఆధ్వర్యాన బుధవారం ఉచిత ఇసుక విధానంపై బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సకాలంలో ఇసుక దొరక్క భవన కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం కేవలం రవాణా ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్ గుప్తా, గాలి కృష్ణారావు, శాసనపురి మురళీకృష్ణ, దొక్కరి శంకర్, కొరికాన శంకర్, జోగ మల్లీ, సైన వల్లభ, సాసుమాని పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం లీగల్

ఈ నెల 12న ఉదయం 10 గంటలకు బార్ అసోసియేషన్ హాల్‌లో కేన్సర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా బార్‌కౌ అసియేషన్ అధ్యక్షులు కిల్లారి ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం మహాత్మగాంధీ కేన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా ప్రారంభిస్తారని అన్నారు. న్యాయవాద కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎపిఎం కూర్మారావు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామాల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామీణ ప్రజల ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని వెలుగు ఎపిఎం పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మండలంలోని కొర్లకోటలో శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా పాల్గొని ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం నిర్వహణ తదితర ఆరోగ్యకరమైన విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్, మహిళా పోలీస్ పి.భవాని, గ్రామ సర్వేయర్ హేమలత, వెలుగు క్లస్టర్ కో-ఆర్డినేటర్ రమణ, ఆరోగ్యశాఖ సిబ్బంది భగవాన్ దాస్, కుమారి, ఆశావర్కర్ గోవిందమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



పనులు చేసేందుకు సిద్ధమవుతున్న రైతులు

బాహుదా ఛానల్‌లో శ్రమదానం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం బాహుదా నదిలోని బెల్లుపడా ఛానల్ మరమ్మతులకు రైతాంగం ముందుకొచ్చింది. బుధవారం ప్రొక్లెయినర్‌తో పూడికలను తొలగించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి కోసం శ్రమదానం చేయకపోతే ఇబ్బందులు ఎదురవుతాని భావించి రైతులు సమిష్టిగా ఛానల్ పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఆసీ చిరంజీవులురెడ్డి, అనపన పీతాంబరరెడ్డి, కురమ్మయ్యరెడ్డి, ఎదురు రాజు పాల్గొన్నారు.



వెంకయ్యనాయుడుతో ఎమ్మెల్యే ఈశ్వరరావు

వెంకయ్యనాయుడును కలిసిన ఎన్ఇఆర్

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం విశాఖపట్నంలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును విశాఖపట్నంలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. బిజెపి జనరల్ సెక్రటరీ కాశీవిశ్వనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ కూటమి నాయకులు పిసిని జగన్నాధం నాయుడు, తిరుపతిపాలెం సర్పంచ్ ఆకుల రవికుమార్, లెంక నారాయణరావు, కె.లక్ష్మణరావు, వెలిచేటి శివ, మన్నె శ్యాం, ఎన్.గిరి తదితరులున్నారు.

రేపు బహిరంగ వేలంపాట

కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యాన ఈ నెల 12న ఉదయం 10 గంటలకు రెండేళ్ల పాటు యాత్రికులకు అమ్మవారి ఫొటోలు, రక్షలు, తాళ్ల విక్రయించేందుకు బహిరంగవేలం పాట నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అదే రోజు 11 గంటలకు అమ్మవారికి యాత్రికులు సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలు, కొబ్బరి చెక్కలు వసూళ్ల చేసుకొనేందుకు కూడా వేలం పాట నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి ఉన్న పాల్గొవాలని కోరారు.



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మణరావు

పక్కాగా సోషల్ ఆడిట్

ప్రజాశక్తి- కవిటి

కవిటి పంచాయతీలో 2023-24 వార్షిక ఏడాదికి రూ.1.47కోట్లతో చేపట్టిన పనులకు పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించినట్టు ఎపిఒ మోహనరావు తెలిపారు. సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన కవిటి పంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఈ సభలో పంచాయతీ పరిధిలో 1830 సామాజిక పింఛన్లు, రూ.1.47 కోట్లతో చేపట్టిన ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులకు చెందిన ఆడిట్ వివరాలు తెలియజేశారు. అదే విధంగా ఈ ఏడాది పంచాయతీలో 1570 మంది కూలీలకు ఉపాధి పనికల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇఒ వీరభద్రస్వామి, నాయకులు ఆరింగి మధు, బెందాళం రమేష్, ఆరింగి రాజు, దేవాడ దుర్యోధన, బెందాళం తిరుమలరావు పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీ

నందిగాం : రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న ఎరువులను రైతులు వినియోగించుకోవాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పి.అజయ్ కుమార్ అన్నారు. మండలంలోని దేవలభద్ర సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టెక్కలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.వి.తిరుమలరావు మాట్లాడుతూ రైతులు విధిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కలుపు నివారణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ఎఒ శ్రీకాంత్‌శర్మ, టిడిపి నాయకులు ఎం.బాలకృష్ణ, పి.చంద్రశేఖరరావు, ఎస్.జానకిరామ్, ఎం.సింహాచలం, జీరు మోహనరావు, ఎ.సుదర్శనరావు, కె.విశ్వనాథం పాల్గొన్నారు.



ఎరువులను పంపిణీ చేస్తున్న అజయ్‌కుమార్

రైల్వేస్టేషన్‌లో కుక్కల బెడద



రైల్వే నడక వంతెనపై సేదతీరుతున్న శునకాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకాకుళం రోడ్ ఆమదాలవలస రైల్వేస్టేషన్‌లో గత కొంతకాలం నుంచి రైల్వే ప్రయాణికులకు కుక్కల బెడద తప్పడం లేదు. కేంద్ర రైల్వే శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధుల ద్వారా రైల్వేస్టేషన్ లోపల భాగంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటిస్తూ రైల్వే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడానికి కోట్ల రూపాయలు ప్రతి ఏడాది ఖర్చు చేస్తుంది. ఇటీవల కాలంలో శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌కు స్వచ్ఛభారత్‌లో భాగంగా స్వచ్ఛ ఉత్తమ రైల్వేస్టేషన్‌గా గుర్తించి అవార్డు కూడా అందించారు. ఉత్తమ స్వచ్ఛభారత్ రైల్వేస్టేషన్ అవార్డు అందుకున్న ఈ రైల్వేస్టేషన్‌లో పారిశుధ్య నివారణలో మాత్రం లోపాలు కనిపించినప్పటికీ నిత్యం కుక్కలు ఎక్కువ శాతం ప్లాట్‌ఫారం, వంతెన మెట్లపై తిష్ట వేసి ప్రయాణికులు వచ్చి పోయేటప్పుడు కొన్నిసార్లు విరుచుకు పడుతున్నాయి. గతంలో మూడవ నెంబరు ప్లాట్ ఫారంపై అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో అక్కడ నిలుచున్న ప్రయాణికులపై కుక్క ఒక్కసారి దాడి చేయడంతో వారు పక్కన ఉన్న స్తంభాన్ని ఢీకొనగా అది ఒక ప్రయాణికురాలు కాలుపై పడి వికలాంగురాలుగా మారింది. ముఖ్యంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ కొంత మంది సిబ్బందిని నియమించి పూర్తిస్థాయిలో నిర్వహణ చేస్తున్నట్లు చూపడమే కాకుండా కనీస పర్యవేక్షణ లేకపోవడమే రైల్వేస్టేషన్ ఈ దుస్థితికి కారణమని రైల్వే ప్రయాణికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

సిసిఆర్‌సి కార్డులు పొందాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

కౌలు రైతులుగా నమోదు చేసుకుని గుర్తింపు కార్డులను పొందాలని వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాసాచార్యుల పేట రైతు సేవా కేంద్రంలో కౌలు రైతుల గుర్తింపు, నమోదుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతులుగా నమోదు చేసుకుని గుర్తింపు కార్డులను పొందాలని తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు పొందడం ద్వారా పంట రుణాలు ఈ పంట నమోదు, పంట నష్టపరిహారం, పంటల భీమా, పంట కొనుగోళ్లు, విఆర్ఒ మహేష్ రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటివి అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వరి, వివిధ రకాల పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో చేపట్టాల్సిన నారుమడి, యాజమాన్యం, వరి వెదలో చేపట్టాల్సిన కలుపు, నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు.



ఎరువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, వ్యవసాయాధికారి

అనంతరం భూసార పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఇఫ్కో డిఎం లోకేష్ మాట్లాడుతూ నానో యూరియా, నానో డిఎపిపై రైతులకు వివరించారు. ఈ సదస్సులో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, విహెచ్ఎ పీసా జగదీశ్వరరావు, విఆర్ఒ మహేష్, రైతులు పాల్గొన్నారు.

'జ్ఞానభారతి' డైరీ ఆవిష్కరణ

ఇచ్ఛాపురం: స్థానిక జ్ఞాన భారతి విద్యా సంస్థలు డైరీని పాఠశాల సెక్రటరీ, సిఇఒ జోహార్‌ఖాన్, సిఐ టి.ఇమాన్యుల్‌రాజు, పట్టణ ఎస్ఐ సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అత్యున్నత విద్యాప్రమాణాలతో జ్ఞానభారతి పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రపంచానికి సరిపడే విధంగా టెక్నాలజీతో అనుసంధానమయ్యే విద్యను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. అటువంటి విద్యను జ్ఞానభారతి అందించడం గొప్ప విషయమన్నారు. మైక్రోసాఫ్ట్ వారి హైబ్రిడ్ లెర్నింగ్ సెంటర్ విద్యార్థులకు ఎంతో ఉపకారిగా ఉంటుందని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. జోహార్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే విధంగా డైరీ రూపకల్పన చేశామన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందుభూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, పాఠశాల మేనేజర్ ప్రమోద్‌కుమార్, ట్రాన్స్‌పోర్టు మేనేజర్ అలీమ్ ఖాన్, పిఇటిలు కైలాస్ పండా, రాము పాల్గొన్నారు.



డైరీని ఆవిష్కరిస్తున్న సిఐ ఇమాన్యుల్‌రాజు, తదితరులు

అరసవల్లిలో కళావిలాసం ప్రారంభం



శతావధానం చేస్తున్న డాక్టర్ అపర్ణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని ఇంద్ర పుష్కరిణి ఆవరణలో ఉన్న వైజయంతి ఉత్సవ వేదిక వద్ద శ్రీ సుమిత్ర కళాసమితి ఆధ్వర్యాన ద్విశతావధాన కళావిలాసం పేరిట అవధాన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. అవధాన సరస్వతి డాక్టర్ బులుసు అపర్ణ ద్విశతావధానం చేస్తున్నారు. కళావిలాసం అపర్ణ ప్రతిభా కిరణ ద్యోతకం పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 216 మంది కవులు హాజరై తమ ప్రశ్నలను సంధిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్నారు. బుధవారం మొదలైన ఈ కార్యక్రమం నాలుగు రోజుల పాటు జరగనుంది. కార్యక్రమంలో సభా సంచాలకులుగా డాక్టర్ పేరి రవికుమార్, విశాఖకు చెందిన పంతులు తపస్వి, విజయవాడకు చెందిన దండిబొట్ల దత్తాత్రేయ శర్మ, పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్, అరసవల్లి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, ఇఒ ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టేబుల్ వితరణ

వజ్రపుకొత్తూరు: మండలంలోని బెండి ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయాన్ హనుమంతు ఎండుదొర తమ వంతు సహకారం అందించారు. పలాస-కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన పాఠశాలకు రూ.7 వేలు విలువ గల గోద్రెజ్ టేబుల్, దానిపై గ్లాస్, ప్లాస్టిక్ చైర్ బుధవారం వితరణ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, లయన్ మెంబెర్స్ కింతలి రామన్న, వీరఘట్టం వెంకటరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టేబుల్ అందజేస్తున్న క్లబ్ సభులు



గృహప్రవేశం చేస్తున్న దుర్గారావు బాబ్జీ

వృద్ధురాలికి గృహ నిర్మాణం

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం నౌపడలో నిరుపేద వృద్ధురాలు గుజ్జు బూలమ్మకు చెన్నూరు నారీ మనీ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెన్నూరు దుర్గారావు బాబ్జీ గృహాన్ని నిర్మించారు. తన ట్రస్టు ద్వారా మేస్త్రి రెయ్యి గోవింద సహాయంతో రూ.60 వేలు ఖర్చుతో నౌపడలోని ఓరెమ్మడి దగ్గర రేకులతో ఒక గృహాన్ని నిర్మించారు. ఈ మేరకు స్థానిక మహిళలు, యువకుల ఆధ్వర్యాన బుధవారం గృహప్రవేశం చేశారు. భూలమ్మకు నెల రోజులకు సరిపడా కిరాణా సరుకులను, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు బాబ్జీ మాట్లాడుతూ వృద్ధురాలి దీని పరిస్థితిని చూసి సహాయం అందించమన్నారు. ట్రస్టు ద్వారా ఆమె యోగక్షేమాలు చూస్తామని తెలిపారు. వృద్ధురాలికి అండగా నిలిచినందుకు ట్రస్టు చైర్మన్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంతోష్, బాలరాజు, రాజబాబు, వాసు పాల్గొన్నారు.

వివాద భూముల వివరాలు సేకరించాలి

పలాస: న్యాయవరమైన రెవెన్యూ భూములకు సంబంధించి కోర్టు వివాదంలో ఉన్న వాటిపై అధికారులు చొరవ చూపాలని, వాటి వివరాలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని ఆర్‌డిఒ భరత్ నాయక్ అన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టు కేసుల్లో ఇరుక్కున్న ప్రభుత్వ భూములపై వివరాలు సేకరించాలని, ఏ మేరకు వివాదాల్లో ఉన్నయో వాటి వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో ఎఒ కె.సూర్యనారాయణ, డిటిలు లక్ష్మీనారాయణ, భాగ్యలక్ష్మి, వాయలవల్లి గిరిలు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు

నందిగాం: నందిగాం పంచాయతీ పరిధిలోని నందిగాం, పెంటవూరు, వెనుగోపాలపురం, కొండపేట, తుంగ పేటస్వామిపేట గ్రామాల్లో బుధవారం ఫాగింగ్ మిషన్ ద్వారా వాయువును బుధవారం వెదజల్లారు. దోమల నియంత్రణకు మురుగు కాలువల్లో, ప్రభుత్వ కార్యాలయాలు వీధుల్లో చేపట్టామని కార్యదర్శి కె.లత తెలిపారు.

కించపరిచే వ్యాఖ్యలు సరికాదు

పలాస: బ్రాహ్మణులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదని, సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలంతో తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంఘ నాయకుడు ధర్మపురి అనిల్ శర్మ కోరారు. కాశీబుగ్గ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైదిక పురోహిత స్మార్త బ్రాహ్మణులపై పార్వతీపురం మన్యం జిల్లా తిమిని ప్రాంతానికి చెందిన వ్యక్తి పైల దాస్ పది రోజులుగా సోషల్ మీడియా వేదికగా బ్రాహ్మణులను కించపరిచడాన్ని ఖండిస్తున్నా మన్నారు. పైల దాస్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎం. రాంప్రసాద్‌శర్మ, నగరంపల్లి మురళీకృష్ణశర్మ, ఎస్. బాలమురళీకృష్ణ శర్మ, నగరంపల్లి విశ్వనాథ్ శర్మ, గరిమెళ్ల రమేష్ శర్మ, దార్లపూడి నాగరాజ్ శర్మ పాల్గొన్నారు.

నేత్ర వైద్య పరీక్షలు

సంతబొమ్మాళి : జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో స్థానిక వెంకటేశ్వర ఆప్టికల్స్ ఆవరణలో శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బుధవారం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆప్తాలమిక్ ఆఫీసర్ టి.శివప్రసాద్ 68 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 35 మందికి ఆపరేషన్ కోసం శంకర్ ఫౌండేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర ఆర్టికల్స్ యజమాన్లి అల్లు కోమలి, క్యాంప్ కో–ఆర్డినేటర్లు అల్లు రమేష్, టి.రామారావు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లలో బుధవారం పారిశుధ్యం పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకు పోతున్న పూడికలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. పారిశుధ్యం వారోత్సవాల్లో భాగంగా గ్రామ పురవీధుల్లో నిల్వ ఉన్న చెత్తను శుభ్రం చేసి ట్రాక్టర్ సహాయంతో ఆరుబయట పారబోస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌రేఖ తెలిపారు. పంచాయతీ నిధుల నుంచి పారిశుధ్య పనులకు వెచిస్తున్నట్లు తెలిపారు.

దాతలు ఆదుకోవాలి

సోంపేట: ఒకవైపు పేదరికం, మరోవైపు ఊబకాయంతో పాటు మధుమేహం, ఇతర వ్యాధులతో మంచాన పడి చికిత్సకు సైతం డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని దాతలు సాయం చేయాలంటూ బూరగాంకు చెందిన లోయ వేణుగోపాల్ వేడు కుంటున్నాడు. సోంపేటలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 953600116 ఫోన్ పే నంబరుకు విరాళాలు అందజేసి ఆదుకోవాలని కోరారు.

అనాథ పిల్లలకు అన్నదానం

శ్రీకాకుళం అర్బన్: నియోజకవర్గం పరిధిలో ఉన్న వీర మహిళ బొడ్డి మోహన లక్ష్మీ ఆధ్వర్యాన నగరంలోని బెహరా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులు, అనాథ పిల్లలకు అన్నదాన వితరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వాటితో పాటు మూడు ఫ్యాన్లు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు సైతం అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ఉత్తరాంధ్ర ఎలక్షన్ కమిటీ సభ్యులు కొండా ఉదయ శంకర్, నాయకులు గురుప్రసాద్, ప్రదీప్, నవీన్, వెంకీ, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జనసేన నాయకులు

శ్రీకాకుళం: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను జనసేన నాయకులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, జనసేన ప్రచారకమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొగిరి సురేష్ బాబు, జిల్లా కో–ఆర్డినేటర్ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శులు బొంతు విజయకృష్ణ, కొండా ఉదయ్, గురుప్రసాద్, తాలాబత్తుల పైడిరాజు, వడ్డాది శ్రీనివాసరావు, చిట్టి భాస్కర్, కీర్తి సుశీల, కొంద్రా వరప్రసాద్, పట్టణ నాయకులు పాండ్రంకి రాజేష్ నాయుడు, జనసేన జిల్లా నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నందిగాం : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి బాలక శంకరరావు కోరారు. మండల రిసోర్స్ కేంద్రంలో ఎంఇఒలు జి.నరసింహులు, పి.చిన్నవాడు అధ్యక్షతన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిగులు ఉపాధ్యాయ పోష్టులను తాత్కాలిక సర్దుబాటు సంఘాల సమక్షంలో పారదర్శకంగా చేపట్టాలన్నారు. విద్యార్థుల కిట్ల ట్రాన్స్‌పోర్టు ఛార్జీలను చెల్లించాలన్నారు. సేవా పుస్తకాలను అప్‌డేట్ చేయాలన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాల పంపిణీ చేపట్టాలన్నారు. ప్రతినెలా ప్రధానోధ్యాయుల సమావేశ నిర్వహణ చేపట్టాలన్నారు. మండలంలోని విద్యాభివృద్ధికి సహకరించాలని అన్నారు.



మాట్లాడుతున్న శంకరరావు



మాట్లాడుతున్న సయ్యద్ శిలార్

మైనార్టీల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- పలాస

ముస్లిముల సంక్షేమానికి కృషి చేస్తానని ముస్లిం మైనారిటీ టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ శిలార్ అన్నారు. కాశీబుగ్గ జామియా మస్జిద్‌లో జిల్లా మైనార్టీ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్‌కెఎండి గౌస్ ఆధ్వర్యాన ముస్లిములతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకులు ముస్లిం మైనారిటీలను విస్మరించిందన్నారు. ముస్లిం భూములు అన్యాక్రాంతం కాకుండా శ్మశానవాటికలు, వాటికి ప్రహరీ నిర్మాణం, పాత వాటికి ప్రహరీ నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముస్లిములకు అందేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జామియా మస్జిద్ ప్రెసిడెంట్ ఎస్.కె.భాష, సెక్రటరీ ఎస్.కె.బషీర్, జిల్లా ముస్లిం మైనారిటీలు సభ్యులు ఎస్.కె.నిజాముద్దీన్, బహదూర్ భాష, ఎస్.కె.మోహమద్, షేక్ ఖాసీం, ఇచ్ఛాపురం మైనారిటీ లీడర్ మొహమ్మద్ జిలానీ పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు చేరాలి



సచివాలయ సిబ్బందికి చిత్రపటాలను అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు చేరేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కూటమి నాయకులు పైడి మురళీమోహన్, కిల్లి సిద్ధార్థ అన్నారు. బుధవారం మండలంలోని పురుషోత్తపురంలో సచివాలయ సిబ్బందిని కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రజలకు పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందికి సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలను సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో కిల్లి గోపి, పైడి కృష్ణ, కిల్లి రాజారావు, కొత్తకోట విష్ణు, విజయ్ కుమార్, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి- పలాస

మండలంలోని కొటారింగ్ తాళభద్రలో బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వెంపటాపు సత్యం, ఆదిపట్ల కైలాసం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాటానికి ఊపిరి లూదిన ఉపాధ్యాయులు వెంపటాపు సత్యం, ఆదిపట్ల కైలాసం అని కొనియాడారు. ఆనాటి గిరిజనులు దోపిడీ, పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా వారి ఆధ్వర్యాన పెద్ద ఎత్తున పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సవర బంగ్లా కుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, తాతారావు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వంకల పాపయ్య, పిడి ఎస్యు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అలాగే బొడ్డపాడులో అమరవీరుల స్మారక భవనంలో సత్యం, కైలాసం వర్ధంతి వేడుకలను సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు గొరకల బాలకృష్ణ ఆధ్వర్యాన నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఎఐకెయంయస్ జిల్లా నాయకులు రాపాక మాధవరావు, పిఒఎల్ జిల్లా కన్వీనర్ సార జగన్ పాల్గొన్నారు.

వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి

పలాస: పాఠశాలల్లో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎపి స్కూల్ ఎడ్యుకేషనల్ జాయింట్ డైరెక్టర్ ఎం.జ్యోతికుమారి అన్నారు. పలాస మండల రిసోర్స్ కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతనంగా చేరిన బాల బాలికలకు సంబంధించిన 90 రోజులు నిర్వహించాల్సిన పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలను విద్యప్రవేశ్ పథకం ద్వారా అమలు చేయాలన్నారు. ఈమెతో పాటు ఎంఇఒలు సిహెచ్. శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యం, పోతనపల్లి బాలరాజు, శివ ఉన్నారు.

వైద్య పరీక్షలు మెరుగుపడాలి

పోలాకి: ప్రభుత్వాస్పత్రుల్లో అధునాతన సాంకేతిక పరికరాలు సహాయంతో టిబి వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలు మెరుగుపడాలని ఫైండ్ ఇండియా రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విద్యానిధి సూచించారు. పోలాకి ప్రభుత్వాస్పత్రిని ఢిల్లీ నుంచి బృందం బుధవారం సందర్శించారు. ఈ ఏడాది ఆస్పత్రిలో టిబి వ్యాధి గ్రస్తులను ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, ఎంత మందికి మందులు సరఫరా చేశారు, పరికరాలు సక్రమంగా వాడుతున్నారా? తది తర అంశాలను పరిశీలించారు. డాక్టర్ సుచిత్ర, డాక్టర్ రవి చంద్ర, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, రఘు పాల్గొన్నారు.

పశుగ్రాసంపై అవగాహన

కోటబొమ్మాళి: నాణ్యమైన పశుగ్రాసాలు పండించి పశువులకు మేతకు వేస్తే అధిక పాల ఉత్పత్తి పెరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యసహాయ సంచాలకులు డాక్టర్ ఎం. లోకనాథం అన్నారు. మండలంలోని చౌదరికొత్తూరు, పొన్నాడపేట గ్రామాల్లో పశువైద్యాధికారి ఎల్. కిరణ కుమార్‌తో కలిసి పాడి రైతులకు బుధవారం పశుగ్రాసంపై అవగాహన కల్పించారు. ఈ పశుగ్రాసంతో పశువులకు సులభంగా జీర్ణం అవుతుందన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ కూటికుప్పల ముకుందరావు పాల్గొన్నారు.

అనిల్‌పై చర్యలు తీసుకోవాలి

శ్రీకాకుళం అర్బన్: గుంటూరుకు చెందిన బోరగడ్డ అనిల్ సెల్ఫీ వీడియోలతో మహిళలపై అత్యాచారం చేస్తానని, చిన్నారులనూ వదలనని బాహాటంగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ఆయనపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని జిల్లా టిడిపి ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోర సురేష్ బుధవారం గార పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు అందజేశారు. ఎస్ఐ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేశారు. అనిల్ రాష్ట్రంలో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. టిడిపి, జనసేన నాయకులను, కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషిస్తుడని. హతమారుస్తానని, మహిళలు, చిన్నారులపై అత్యాచారం చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే అనీల్‌ను అరెస్టు చేసి కఠినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

రెండో రోజూ అదే రద్దీ

టెక్కలి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక సరఫరా రెండో రోజు బుధవారం కూడా అదే రద్దీ కొనసాగింది. స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద నిల్వ ఉన్న ఇసుక రీచ్ వద్ద ట్రాక్టర్లు బారులు తీరాయి. ప్రారంభం రోజున 360 టన్నుల ఇసుక సరఫరా చేశారు. బుధవారం 400 టన్నుల ఇసుక రవాణా చేశారు. స్తానిక భూగర్భశాఖ ఎడి ఫణీంద్ర భూషణ్‌రెడ్డి, తహశీల్దార బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో ఇసుక అమ్మకాలు చేపడుతున్నారు. కొద్ది నెలలుగా ఇసుక లేకపోవడంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇసుక విధానం అందుబాటులోకి రావ డంతో భవన నిర్మాణాలు మరలా ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ట్రాక్టర్లు రద్దీ ఎక్కువ కావడంతో గందరగోళ పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

గర్భిణులకు పోషకాహారం

శ్రీకాకుళం అర్బన్: బాలింతలు, గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని, తద్వారా తల్లి, బిడ్డకు శ్రేయస్కరమని 43వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి తోనంగి వెంకన్న యాదవ్ అన్నారు. అంగన్వావాడి కేంద్రంలో బుధ వారం బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి, ఆయా, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.